# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఆదివారం 19.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110


# బౌలర్లు భళా.. చెన్నైకి చెక్ పెట్టిన సన్‌రైజర్స్

ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద మళ్లీ గర్జించింది. గత మ్యాచ్‌లో రాజస్థాన్‌పై చెలరేగిన బౌలర్లు ఈసారి పంజా విసరడంతో చెన్నై సూపర్ కింగ్స్(జూఖ)ను అలవోకగా ఓడించింది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ(59), క్లాసెన్(59) అర్ధ శతకాలతో విరుచుకుపడగా.. ఇషాన్ మలింగ(3–29), నితీశ్ రెడ్డి(2–31)లు బంతితో రాణించారు. భారీ ఛేదనలో టాపార్డర్ విఫలమైనా ఆయుశ్ మాత్రే(30), శివం దూబే(21) పోరాడినా సీఎస్కేను గెలపించలేక పోయారు. మూడో విజయంతో ప్లే ఆఫ్స్ ఆశలు నిలబెట్టుకుంది ఆరెంజ్ ఆర్మీ. పంతొమ్మి దో సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మూడో విజయంతో మురిసింది. సొంత మైదానంలో బ్యాటర్లు, బౌలర్లు రాణించగా రెండు విజయాలతో జోరుమీదున్న చెన్నై సూపర్ కింగ్స్‌ను మట్టికరిపించింది. భారీ ఛేదనను ధాటిగా మొదలెట్టిన చెన్నై సూపర్ కింగ్స్‌ను నితీశ్ రెడ్డి(2–31) ఆదిలోనే దెబ్బ కొట్టాడు. ఫామ్ అందుకున్న శాంసన్(7)ను ఔట్ చేసి అతడు బ్రేకివ్వగా.. ఇంప్యాక్ట్ సబ్ ఆయుశ్ మాత్రే(30) వస్తూనే గత మ్యాచ్ హీరో ప్రఫుల్ హింగేను ఉతికేస్తూ ఐదు ఫోర్లు రాబట్టాడు. ధాటిగా ఆడుతున్న మాత్రేను క్లాసెన్ డైవింగ్ క్యాచ్‌తో పెవిలియన్ పంపాడు.. కాసేపటికే రుతురాజ్ గైక్వాడ్(19)ను ఇషాన్ మలింగ(3–29) వెనక్కి పంపాడు. సర్ఫరాజ్ ఖాన్(25) సైతం ఔటవ్వగా.. డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(0)ను ఔట్ చేసి శివాంగ్ ఐదో వికెట్ అందించాడు.అనంతరం.. మాథ్యూ షార్ట్(34) జతగా శివం దూబే(21) జట్టును గెలిపించేందుకు ప్రయత్నించాడు. కానీ, అనికేత్ వర్మ సూపర్ క్యాచ్ పట్టడంతో షార్ట్ ఆరో వికెట్‌గా డగౌట్ చేరాడు. అయినా దూబే క్రీజులో ఉండడంతో గెలుపుపై ధీమాతో ఉన్న చెన్నై ఆశలపై షకీబ్ నీళ్లు చల్లాడు. 17వ ఓవర్లో దూబేను బౌల్డ్ చేసిన ఈ యంగ్‌స్టర్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. నితీశ్ ఓవర్లో అన్షుల్ (12) సిక్సర్ బాదగా ఆఖరి ఓవర్లో చెన్నై విజయానికి





18 పరుగులు అవసరమయ్యాయి. ప్రఫుల్ వికెట్ తీసి రన్స్ మాత్రమే ఇవ్వడంతో సన్‌రైజర్స్ 10 పరుగుల తేడాతో గెలుపొందింది.

# దిగజారుతున్న అగ్రశ్రేణి మీడియా




## పూర్తిగా పార్టీల రంగేసుకున్న వైనం

## ఇలాంటి మీడియాలకు వందల కోట్ల ప్రజాధనం పంచిపెట్టడం సబబేనా?

## ముసుగులు తొలగిన పాత్రికేయం

## ఛీ కొడుతున్న జనం

11లో..

### సీఈసీ తొలగింపునకు

# మళ్లీ విపక్షాల నోటీస్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** తమ మునుపటి నోటీసులు తిరస్కరణకు గురైనప్పటికీ వెరవకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని కోరుతూ తాజా ప్రయత్నానికి విపక్షాలు సిద్ధమవుతున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇందుకోసం పలు విపక్ష పార్టీల నాయకులు చర్చలు జరుపు తున్నట్టు సమాచారం.అలాగే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాది పార్టీ, డీఎంకే సహా వివిధ పార్టీలకు చెందిన కనీసం ఐదుగురు సీనియర్ ఎంపీలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తొలగింపు ప్రక్రియను ప్రారంభించేందుకు కొత్త నోటీస్ ముసాయిదాను రూపొందించే పనిలో ఉన్నారు.

# 'కృత్రిమ మేధతో ఆందోళన వద్దు



**బెంగళూరు:** కృత్రిమేధ అన్ని రంగాల్లోకి శరవేగంగా విస్తరిస్తున్నది. ఈ నేపథ్యంలో న్యాయవ్యవస్థలో ఏఐ వినియోగంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ (సీజేఐ) కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలంటే అంతర్గత పరిమితులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. శనివారం బెంగళూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఏఐ గురించి భయపడొద్దని న్యాయాధికారులకు సూచించారు. 'టెక్నాలజీ సలహాలు ఇవ్వడంలో ఉపయోగపడుతుంది. మనుషులకు ప్రత్యామ్నాయం కాదు. న్యాయవ్యవస్థలో ఏఐ అనుసంధానం చేయాలంటే సమతుల్యతను పాటించాలి. ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, మానవ మేధస్సు అనుభవాన్ని ఉపయోగించాలి' అని సీజేఐ అన్నారు.

# తెలంగాణ దిక్సూచి కేసీఆర్

### రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### కాంగ్రెస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

### మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల, ఏప్రిల్ 18:** తెలంగాణ దిక్సూచి కేసీఆర్ అని, రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. జగిత్యాలలో నిర్వహించే కేసీఆర్ సభ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, నాయకులతో శనివారం ఆయన మాట్లాడారు. నాలుగు దశాబ్దాలపాటు కాంగ్రెస్‌కు సేవలందించిన తాను, 20 నెలలుగా తీవ్ర మానసిక క్షోభ అనుభవించానని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాసంక్షేమం కోసం పాటుపడే కేసీఆర్ సారథ్యంలో పనిచేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఈ నెల 20న కేసీఆర్ సమక్షం లో బీఆర్ఎస్‌లో చేరబోతున్నానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత మొదలైందని, 'రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి.. కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి' అని ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. తెలంగాణ ఉద్యమకారుడిగా రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేసీఆర్ అహర్నిశలూ కృషిచేశారని, పాలనాపరమైన సౌలభ్యంతో పాటు ప్రభుత్వ సేవల ను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నూతన జిల్లాలు ఏర్పాటు చేశారని కొనియాడారు.



రైతులకు పెట్టుబడి సాయం కింద కేసీఆర్ ఎకరానికి రూ.10వేలు అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.15వేలు ఇస్తామని మాటిచ్చి మోసం చేసిందని, ఇప్పటివరకు మూడు పంటలకు ఎగ్గొట్టిందని మండిపడ్డారు. జగిత్యాలలో ఇల్లు లేని నిరుపేదల కోసం కేసీఆర్ 4వేల డబుల్ బెడ్రూం ఇం డ్లు మంజూరు చేస్తే.. వాటిని జగిత్యాల ఎమ్మెల్యే ఏటీఎంగా మార్చుకున్నారని ఆరోపించారు. ఆనాడు జగిత్యాలలో రైతులు, రైతు కూలీలతో నిర్వహించిన జగిత్యాల జైత్రయాత్ర యావత్ సమాజాన్ని మేలొలిపితే, నేడు జగిత్యాలలో కేసీఆర్ బహిరంగ సభ యావత్ తెలంగాణ సమాజాన్ని జాగృతం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా సమష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కేసీఆర్ సభ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్రం, ప్రజలతో ప్రత్యేకమైన బంధం ఏర్పడిందని, దీనిని ఏవరూ చెరిపేయలేరని ఎమ్మెల్సీ ఎల్ రమణ స్పష్టం చేశారు. సభకు హాజరై ప్రజలంతా కేసీఆర్‌ను దీవించాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు టీ విజయలక్ష్మి, గౌరిశెట్టి దేశాయి, మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# పాత బిల్లును వెంటనే పెట్టండి

### కేంద్రానికి ప్రియాంక సవాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** గత 12 ఏండ్ల పాలనలో తొలిసారిగా ఒక బిల్లును ఆమోదించుకోవడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైన క్రమంలో ఆ పరిస్థితిని తమకు మరింత అనుకూలంగా మార్చుకోవడానికి విపక్ష కాంగ్రెస్ ప్రయత్నాలు ప్రారంభించింది. రాజ్యాంగం (131వ సవరణ) బిల్లు శుక్రవారం లోక్‌సభలో వీగిపోయిన క్రమంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ శనివారం బీజేపీ ప్రభుత్వానికి బహిరంగ సవాల్ విసిరారు. '2023లో అన్ని పార్టీలు ఆమోదించిన పాత మహిళా రిజర్వేషన్ బిల్లును మళ్లీ తీసుకురండి. సోమవారం పార్లమెంట్‌ను సమావేశపరిచి ఆ బిల్లును పెట్టండి. మేమంతా మీకు ఓటు వేసి మద్దతు తెలుపుతాం. అప్పుడు చూద్దాం ఎవరు మహిళా వ్యతిరేకులో' అని ఆమె పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లకు చెందిన పాత బిల్లు నారీ శక్తి వందన్ అధినియం లేదా రాజ్యాంగం (106వ సవరణ) చట్టం 2023, ఎప్పుడో ఆమోదం పొంది లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిందని ప్రియాంక గాంధీ తెలిపారు. ప్రియాంక డిమాండ్‌ను ఇండియా కూటమి సమర్థించింది.

### మిట్టపెల్లి గ్రామ పంచాయతీలో

# నూతన కరెంటు లైన్స్ మంజూరు కొరకు వివరాలు సేకరణ

వాస్తవం : జైపూర్

తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ, మరియు చెన్నూర్ నియోజగవర్గం మీూా, గడ్డం వివేక్ వెంకటస్వామి, జైపూర్ మండల విద్యుత్ అధికారి ూజు మనోహర్ ,ఆదేశాల మేరకు పలు వీధిల లో నూతన లైన్స్ పోల్స్ మంజూరు కొరకు వివరాలు సర్వే చేయడం జరిగింది. మిట్టపల్లి, గ్రామ పంచాయతీ లోనికాలనీ, జెండాగూడెం, కొమ్ము గూడెం,బీసీ కాలనీలో,కరెంట్ లైన్స్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో సమస్యని తీర్చాలని గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు గత కొన్ని రోజుల క్రితం సర్పంచ్ కామెర మనోహర్ ను కోరగా సమస్యను ప్రభుత్వ విద్యుత్ అధికారుల సహకారంతో నేడు నూతన



లైన్స్ కరెంట్ పోల్స్ కొరకు ఎస్టిమేషన్ వివరాలు అలాగే సర్వే చేయడం జరిగింది, నూతన కరెంట్ పోల్స్ త్వరలో మంజూరు చేపిస్తారని భరోసా కల్పిస్తున్నానని సర్పంచ్ మనోహర్ తెలియచేశారు ..ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమ్మరి రాజశేఖర్ అలాగే వార్డు సభ్యులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# మనోహరాబాద్‌లో బిజెపి నాయకుల నిరసన

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

వాస్తవం : మనోహరాబాద్

పార్లమెంట్ సమావేశంలో నారీ శక్తి మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ పడుకోవడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్,మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ లు స్థానిక బిజెపి నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యంలో ఇదొక చీకటి రోజుగా భావిస్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 33% రిజర్వేషన్లతో మహిళా నేతృత్వంలో అభివృద్ధికి బాటలు వేస్తుంటే కాంగ్రెస్,ఇండి కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకొని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే ఇందిరాగాంధీ, సోనియా గాంధీ,ప్రియాంక గాంధీలు మాత్రమే అన్నట్లు



గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి వారి హక్కులకు జరిగిన ఘోర అవమానమని,రానున్న ఎన్నికల్లో మహిళలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి,బూత్ కమిటీ అధ్యక్షులు చిట్టి రాజు ముదిరాజ్,రితీష్ ముదిరాజ్,కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్,సీనియర్ నాయకులు రచ్చ శ్రీకాంత్,ఎర్ర కృష్ణ,సోషల్ మీడియా కన్వీనర్ మంచి గిరీష్ తదితరులు పాల్గొన్నారు..

# రోడ్ సేఫ్టీ పోటీల విజేతలకు ప్రశంసలు

### సర్టిఫికెట్లు అందించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆద్వర్యంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు,వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయించారు. అలాగే జిల్లాలోని పలు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు.





ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై కుటుంబ సభ్యులకు, సమీప ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, వివిధ పాఠశాలల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### రైతులు రసాయన ఎరువుల

# వినియోగం తగ్గించాలి

వ్యవసాయ అధికారి స్రవంతి



వాస్తవం : మనోహరాబాద్

రైతులు సాగు పంటలలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి అన్నారు. మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో శనివారం సాగు పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రైతులు సాంప్రదాయ పద్ధతులు పాటించాలని,ఆధునిక సాగు విధానాలపై దృష్టి సారించాలని కోరారు. రసాయన ఎరువుల వినియోగం వల్ల పంట పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉంటుందని అన్నారు. పంట జీవన దశలు, తెగుళ్లు,పురుగుల నివారణ పోషక లోపాల అంశాలపై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,రైతులు,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

నిరసన తెలిపిన బీజేపీ కార్యకర్తలు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీపై నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ. దిష్టిబొమ్మను తగలబెట్టి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ, పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ప్రవేశపెట్టారని తెలిపారు. అయితే ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్,తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే తదితర పార్టీలు ఓటింగ్‌లో పాల్గొని బిల్లును అడ్డుకున్నాయని ఆరోపించారు. భవిష్యత్తులో మహిళలంతా ఈ పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని వారు వ్యాఖ్యానించారు. పార్టీ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్,నంది నరేష్,ఊడు గుల యాదగిరి, కిరణ్ నాయక్, జితేందర్, అంతర్పుల తిరుపతి, బురక వేణు, కొత్తపెల్లి అంజయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# రైతులకు పంట రుణాల పునరుద్ధరణపై అవగాహన కార్యక్రమం

వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణచాంద మండల కేంద్రంలో పంట రుణాల (కిసాన్ క్రెడిట్ కార్డ్ ) పునరుద్దరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ శ్రీ నవీన్ కుమార్ పురం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రైతులు తమ పంట రుణాలను గడువులోపు పునరుద్ధరించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. సమయానికి రుణాన్ని రీన్యువల్ చేసుకుంటే రైతులకు 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని, గడువు దాటితే వడ్డీ రేటు పెరిగి రైతులకు భారంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ, పంట రుణాల పునరుద్దరణ అవసరాన్ని వివరించారు. అలాగే బ్యాంక్‌లో డిపాజిట్ల ప్రాముఖ్యత, వాటి వల్ల ఖాతాదారులకు కలిగే ప్రయో



జనాలు, ప్రభుత్వ బీమా పథకాల గురించి కూడా వివరించారు. ఈ సమావేశంలో టీజీబీ నిర్మల్ రీజియన్ సీనియర్ మేనేజర్ (బిజినెస్) విలాస్, లక్ష్మణచాంద బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్, డీఓ రికవరీ చిన్నా రెడ్డి, సర్పంచ్ కవిత రాజు, వైస్ సర్పంచ్ వర్న రవి, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, ఆట్ల రామ్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు ప్రశాంత్, శాంతన్ తదితరులు పాల్గొన్నారు.

# దాచిన సొమ్ము దయ్యాల పాలు

డబ్బు పొదుపు చెయ్యంగా.. లేని "ఓటీపీ"లు తియ్యంగా దేనికో

కాలం చెల్లిన బాండ్లకు మొత్తం పైసలు ఇవ్వటం లేదంటున్న బాధితులు.

బాధితుల బాండ్ లను" సెబి" కి అప్పగించారా..లేదా కోట్ల రూపాయల స్కాం..ఎంపీ సాబ్..జర దేఖోనా

వాస్తవం : మందమర్రి



మంచిర్యాల జిల్లా మందమర్రి మార్కెట్‌లో ఉన్న సహారా కార్యాలయం ముందు సహారా ఇండియా సంస్థలో డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేసి,కాలపరిమితి దాటిపోయి 4-5 సంవత్సరాలు గడుస్తున్నా.. సహారా యాజమాన్యం డబ్బులు చెల్లించకపోవడానికి నిరసనగా ..బాధితులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లే కార్డ్ల తో నిరసన వ్యక్తం చేశారు. అలాగే సహారా ఇండియాలో వారు ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్ల కాలపరిమితి దాటిపోయిన, మా డబ్బులను మాకు వెంటనే చెల్లించాలని నిరసన చేస్తూ.. పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే.. సి. ఆర్. సి. ఎస్ పోర్టల్ లో గడువు తీరిన బాండ్లు ఇప్పటికీ కంప్యూటర్లో అప్లోడ్ కావడం లేదు ,ఎండ్లు గడుస్తున్న అండర్ ప్రాసెస్ అని చూపిస్తున్నాయి. ఇది ఏమిటని మా బాండ్ల డబ్బులు సహారాలో ఉన్నాయా..? లేదా వ్యక్తిగతంగా ఎవరైనా వాడుకున్నారా అని ప్రశ్నించినందుకు మందమర్రి పట్టణానికి చెందిన చిలుక సంజీవ్ అనే బాధితుని పై లీగల్ నోటీసులు జారీ చేసి భయభ్రాంతులకు గురి చేసిన ఉదాంతం ఇటీవల బయటపడింది. దీనిపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.అలాగే సహారా బాధితుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని.ఎం ఎల్ ఏ,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి,అదే విధంగా..పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సహారా బాధితుల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని బా ధితులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా..మందమర్రి సహారా ఇండియా మేనేజర్ కి మా డబ్బులు మాకు వెంటనే ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో..సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం,తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు సహారా ఇండియా బాధితుడు గజెల్లి వెంకటయ్య,సహారా బాధితులు సిహెచ్ సంజీవ్,డి.రాజమౌళి,రామ్ నరేష్ బాబు, సి హెచ్ సంపత్,ఎస్ మధు,దుర్గం మల్లేశ్వరి,భేరి రమాదేవి,దూత లక్ష్మి,పాషా,శ్రీనివాస్ అబేదా బండి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సమస్యలపై టీపీఎఫ్ ఆందోళన

వాస్తవం : కాటారం

కాటారం మండలంలో వంటగ్యాస్ సరఫరాలో నెలకొన్న సమస్యలపై తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్యాస్ బుకింగ్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే గ్రామాల్లో ఇంటింటికి డెలివరీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ డెలివరీకి 20 రోజులు పడుతుండడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గ్యాస్ గోదాముల వద్ద బ్లాక్ మార్కెట్ జోరుగా కొనసాగుతోందని ఆరోపిస్తూ, కమర్షియల్ గ్యాస్ రూ.1850 ఉండగారూ.3000 కు, గృహ గ్యాస్ రూ.1000 ఉండగా రూ.2000కు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది వినియోగదారుల నుంచి ముందుగానే ఓటీపీ తీసుకుని గ్యాస్‌ను ఇతరులకు విక్రయిస్తున్నారని ఆరోపించారు.గ్యాస్ కొరత కారణంగా చిన్న హోటల్ యజమానులు, బజ్జీ బండ్లు,



టీ దుకాణాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుని గోదాములను తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూవైఎఫ్ఐ అధ్యక్షుడు అక్కల బాపు, నాయకపోడు సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి మల్లయ్య, మహిళా నాయకురాలు కాలినేని రాజమణి తదితరులు పాల్గొన్నారు.

నస్తూర్పల్లిలో సీఎం పర్యటన ఏర్పాట్లపై

# అదనపు కలెక్టర్ ఆదేశాలు



వాస్తవం : కాటారం

కాటారం మండలం నస్తూర్పల్లి గ్రామంలో ఈనెల 20 న జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. సభ ప్రాంగణాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న డోజర్ పనులు, వేదిక ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీవో మల్లికార్జున్ రెడ్డి, ఎంపీడీవో అద్దూరి బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీఓ వీరస్వామి, కాటారం ఎస్సై శ్రీనివాస్, కాళేశ్వరం ఎస్సై తదితర అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు బయలుదేరిన

# ఉద్యమ కళాకారులు



వాస్తవం: వేములవాడ

హైదరాబాద్ లోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ తార్నాక వద్ద శనివారం జరుగే ఉద్యమ కళాకారుల రాష్ట్రస్థాయి సదస్సు వేదిక కు ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి తరలి వెళ్లారు.రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య,ఉత్తర తెలంగాణ కన్వీనర్ బొడ్డు రాములు, జిల్లా ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు,జిల్లా కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ,మొగులోజి లక్ష్మీరాజం, దొంగరి లక్ష్మీరాజం,జిల్లా నాయకులు బొడ్డు నారాయణ,సిరిసిల్ల శంకర్,పుల్కం లచ్చన్న, దుమ్ము లక్ష్మీరాజం,ఎర్ర రవి, రాజా మామిండ్ల సత్తయ్య, మెరుపుల గంగాధర్,బిల్ల వెంకట్,నర్సయ్య, ఛావనపల్లి లక్ష్మీనారాయణ, నల్లగొండ శ్రీనివాస్,మునిగంటి లక్ష్మీపతి,తదితరులు హైదరాబాద్ తరలి వెళ్లారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, కళాకారులకు నెల పింఛన్, హెల్త్ కార్డు, ఉచిత రవాణా,తదితర సమస్యలను పురస్కరించాలని డిమాండ్ చేశారు.



# క్లిష్టమైన సర్జరీలకు నిలయంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 18**

పెద్దపల్లి కి చెందిన 14 ఏళ్ల బాలుడు వారం క్రితం కరీంనగర్ లో రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యాడు.వెంటనే కరీంనగర్ స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలోకి వెళ్ళగా ఇది అత్యంత క్లిష్టమైన సర్జరీ దానికి ఖర్చు ఎక్కువగా అవుతుంది అని చెప్పడం జరిగింది. పేషంటు తల్లిదండ్రులు వారం తరువాత ఏమీ చేయని స్థితిలో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్ ని కలిసి వారి సమస్య ను వ్యక్తపరచడం జరిగింది. వెంటనే సూపర్డెంట్ స్పందించి అక్కడి ఆర్థో సర్జన్స్ కి ఆ బాలుడి ని చూపించడం జరిగింది.డాక్టర్లు చూడగా ఆ బాలుడి కుడి టిబియా (మోకాలి ఎముక) యొక్క వెనుక-మధ్య భాగంలో తుక్కు తుక్కుగా విడిపోయిన అవల్షన్ ఫ్రాక్చర్ ఉండటం,అలాగే కుడి మోకాలి అంతర్గత గాయాలు ఉన్నట్లు గమనించారు.శనివారం ఆ బాలుడికి కార్పోరేట్ ఆసుపత్రిలో చేసే ఖరీదైన టైటానియం స్క్రూలతో క్లిష్టమైన శస్త్ర చికిత్స అగు ఎముకను సరిచేసే ఓపెన్ రిడక్షన్ అండ్ ఇంటర్నల్ ఫిక్సేషన్ చేసి రక్షించారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ కుమార్ గౌడ్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్,డాక్టర్ వినయ్ కుమార్ ఆర్థోపెడిక్ సర్జన్,అనేస్తేషియా డాక్టర్ రామం పాల్గొన్నారు.ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందాన్ని,ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు,2 డి ఎకో సేవలు,ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు,యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని,ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని,వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని,ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని,ఆర్ఎంఓ ని,నేరుగా సూపరింటెండెంట్ ని సంప్రదిశీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు,వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ డా.కే శ్రీధర్ తెలియచేయడమైనది.ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియజేసారు.





# తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు పెద్దపీట

**మంత్రి దామోదర్**

**కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి**

**వాస్తవం : అందోల్**

తెలంగాణ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. శనివారం నాడు చౌటకుర్,అందోల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆందో లును ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిద్దామని ఎటు చూసినా కాలేజీ లే కనిపిస్తున్నాయని శివంపేట నుండి అందోల్ వరకు ప్రస్తుతం కాలేజీ లే దర్శనమిస్తున్నాయని తెలిపారు. మీకు ఇంకా ఏం అవసరమైన ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇంత మంచి చక్కని అవకాశాన్ని ఇచ్చిన ప్రభుత్వానికి మీరు మీరు మంచిగా చదువుకుని పేరు తేవాలని తెలిపారు. ఈ కాలేజీలలో చదువుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఇందులో భాగంగానే చౌటుకూరు మండలం శివంపేట ,జోగిపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూ ల్యాండ్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ నిధులు 43 లక్షల తో రూపొందించిన మెకానికల్ వర్క్ షాప్ షెడ్డును ప్రారంభించారు, అలాగే పాలిటెక్నిక్ కాలేజీలో డిఎంఎఫ్టి ఆరు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ ఎల్ ఈడి స్ట్రీట్ లైట్లు ప్రారంభించారు. అనంతరం 26 లక్షలతో తోషిబా కంపెనీ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగిపేట కాలేజీకి రెండు కోట్ల 35లక్షల 75000 సిఎస్ఆర్ విధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనంతరం ఆందోలులో కోటి 80 లక్షలతో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఆధ్వర్యంలో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించారు. అనంతరం, ఐదు కోట్ల తో రూపొందించే అందోల్ పెద్దచెరువు పర్యాటక కేంద్ర నికి ట్యాంక్ బండ్ రెస్టారెంట్ కుశంకుస్థాపన, 20 కోట్లతో రూపొందించేఅందోల్ ఎంపీడీవో కార్యాలయంలో సమీకృత భవనాలకు శంకుస్థాపన, సర్వాంగ సుందరంగా తయారైన జోగిపేట డిజిటల్ లైబ్రరీ నీ ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అదనపు కలెక్టర్ పాండు, న్యూ ల్యాండ్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ డివి రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అంజయ్య,సర్పంచ్ సంధ్యారాణి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, సురేందర్ గౌడ్, కౌన్సిలర్లు మర్రి అరుణకుమారి, నాని,పట్లోళ్ల ప్రవీణ్,అరుణ్ కుమార్,రాజశేఖర్, మార్కుఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి,డి ఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.






## స్వాతంత్ర యోధుడు తాంతియా తోపే వర్ధంతి



వాస్తవం: వేములవాడ

భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో గొప్ప నాయకుడు, బ్రిటిష్ వారికి గెరిల్లా పద్ధతిలో ముచ్చెమటలు పట్టించిన తాంతియాతోపే 167 వ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ కార్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం తాంతియా తోపే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అత్యంత ప్రభావవంతమైన గొప్ప నాయకులలో తాంతియాతోపే ఒకరని అన్నారు.ప్రయోగాలకు లొంగకుండా దేశ స్వాతంత్ర్యానికి ఉరి కదంబానికి బలైన మహా వీరుడని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,దాసరి సుజాత,అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల,విద్యార్థులుపాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం దేవుని తండాలో శనివారం గ్రామ పంచాయతీ సర్పంచ్భూక్యా మోహన్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. బాటసారులకు,రైతుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ పాలక వర్గం,ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# జాతీయ స్థాయిలో మరోసారి మెరిసిన 'కృష్ణవేణి'

**రామగిరి మండలానికే వన్నె తెచ్చిన కృష్ణవేణికి ప్రముఖుల ప్రశంసలు**

వాస్తవం : రామగిరి

శుక్రవారం రోజున హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్ లో జరిగిన లీడ్ సంస్థ వారు నిర్వహించిన శిక్ష్యా అవార్డ్స్ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో 3500 ల పాఠశాలల నుండి ముందంజలో గల 300 ల పాఠశాలలకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా అందులో రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పిన్నకిల్ ప్లస్ విభాగంలో జాతీయ స్థాయిలో రెండో స్థానమును కైవసం చేసుకుంది.మొదటి మూడు స్థానాల కోసం తమిళనాడు,తెలంగాణ,కేరళ స్టేట్స్ కి చెందిన పాఠశాలలు పోటీ పాటగా తెలంగాణ నుండి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ద్వితీయా స్థానంలో నిలవడం విశేషం,ఈ కార్యక్రమంలో లీడ్ సీఈఓ,ఫౌండర్ సుమిత్ మెహతా,అకాడమిక్ హెడ్ లోలక్ బేబీ,సౌత్ ఇండియా మార్కెటింగ్ హెడ్ శ్రీకాంత్ చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి,ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ లు అవార్డులు అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మాకు ఈ అవార్డ్స్ రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.




**మద్యం సేవించి వాహనం నడిపితే**

# జైలు శిక్ష,జరిమానా తప్పదు

**మద్యం సేవించి పట్టుపడితే గరిష్ఠంగా ఆరు నెలల జైలు శిక్ష తప్పదు**

**మద్యం సేవించి పట్టుబడిన 18 మంది మందు బాబులకు జైలు శిక్షలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

మద్యం సేవించి వాహనాన్ని నడిపిస్తే చర్యలు తప్పదని, జైలు శిక్షతోపాటు జరిమానాలు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హెచ్చరించారు.సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 20 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడగా వారిని పోలీసులు శనివారం సిరిసిల్ల కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ ప్రవీణ్ జైలు శిక్షలు,జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు..9 మందికి ఒక రోజు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 4000 చొప్పున జరిమాన, 7 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ 5000 చొప్పున జరిమానా, ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.5000 జరిమానా, ఇద్దరికి ఒక్కొక్కరికి రూ 10,000 జరిమానా విధించినట్లు వివరించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్..అలైవ్ కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి



కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ కార్యవర్గం ఎన్నిక

వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ తన కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తు శనివారం సిరిసిల్లలో నూతనంగా శాఖను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి విద్యాసాగర్ ముఖ్య అతిథిగా విచ్చేసి శాఖ కార్యకలాపాలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు ఈ శాఖ అండగా ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం సిరిసిల్ల శాఖ కోసం నూతన కార్యవర్గం అధ్యక్షులుగా జి మహేష్,కార్యదర్శిగా ఇ ప్రశాంత్,కోశాధికారిగా కె ప్రశాంత్,ఉపాధ్యక్షులుగా కె రమేష్,జాయింట్ సెక్రటరిగా కె సాయికృష్ణ, కమిటీ సభ్యులుగారాజు,రమేష్,రాకేష్,శ్రీరామ్, కిశోర్ లు ఎన్నికయ్యారు.



# జైపూర్ కేజీబీవీ హాస్టల్‌లో విషాదం

**సీసీటీవీ కార్మికుడు మృతి**

వాస్తవం : జైపూర్

జైపూర్ మండలంలోని కేజీబీవీ హాస్టల్‌లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పనులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయన సంఘటన చోటుచేసుకుంది మంచిర్యాల జిల్లా తిలక్ నగర్‌కు చెందిన తోగిటి శివ (29) సీసీటీవీ రిపేర్ వర్కర్‌గా పనిచేస్తూ, కాంట్రాక్టర్ ఆర్. రమేష్ ఆధ్వర్యంలో హాస్టల్‌లో కెమెరాల ఇన్స్టాలేషన్ పనులు చేపట్టాడు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం స్టాండ్‌పై నిలబడి పనిచేస్తుండగా, అతను అకస్మాత్తుగా పై నుంచి కింద పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు.అక్కడున్న వారు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.కాంట్రాక్టర్ సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా పనులు చేయించడంతోనే ఈ ఘటన జరిగిందని మృతుడి అన్న విజయ్ ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.





**దళిత రత్న అవార్డు అందుకున్న**

# నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



వాస్తవం : వేములవాడ

హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవం2026 సందర్భంగా దళిత, బహుజన, ప్రజా ఉద్యమాలలో గత 16 సంవత్సరాలుగా సేవలు అందించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా దళిత నాయకుడు నీరటి శ్రీనివాస్‌కు దళిత రత్న అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోకో -కన్వీనర్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా నీరటి శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా వేములవాడలో అంబేద్కర్ జేఏసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నీరటి శ్రీనివాస్‌ని శనివారం శాలువాలతో ఘన సన్మానం నిర్వహించారు. దళిత, బహుజన ఉద్యమాలకు నీరటి శ్రీనివాస్ చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జాక్ నాయకులు, కౌన్సిలర్లు సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజు, నాయకులు మేట్ల దేవానంద్, చేర్ల రమేష్, గుడిసె మనోజ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కో- కన్వీనర్లు కిషోర్ మూలే, జింక శ్రీధర్, చందు్రి మండల అధ్యక్షులు అశ్విపర్తి ఏసు కుమార్, చేర్ల సుధీర్, నీరటి కిరణ్ కుమార్, అడ్వకేట్ గుడిసె అరుణ్, పాస్టర్ రవి కుమార్, మన్నే నాగేష్, భరత్ ,తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యోగులకు**

# క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



వాస్తవం : రామగిరి

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శనివారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.మొత్తము 193 ఖాళీ క్వార్టర్లు ఉండగా,ఫ్రెష్ అలాట్మెంట్,చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 48 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా,08 మంది ఉద్యోగులు హాజరై,07 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు.వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్టేట్సు జియం బి.వి. సత్య నారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి,సత్రం సమ్మయ్య,సివిల్ డిజియం రాజేంద్ర కుమార్,ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్ ఎస్టేట్స్ అధికారి ఎస్.శ్యామల,క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య రెడ్డి,దాసు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజల దాహం తీర్చడం మా బాధ్యత అంటున్న 'వర్ష కృష్ణ'

వాస్తవం : కాసిపేట

మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం,కోమటి చేను బస్టాండ్ ప్రాంతంలో స్వచ్ఛందంగా,కాసిపేట ఎస్సై ఆంజనేయులు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించి, దుర్గం.వర్ష కృష్ణ తమ మానవతను చాటుకున్నారు. ఈ సందర్భంగా "వర్ష కృష్ణ"మాట్లాడుతూ.. సుమారు రెండు నుంచి ఏడు సం"లకు ఒక్కసారి సంభవించే "ఎల్ నినో "వలన తీవ్రమైన ఎండల కారణంగా, ప్రజల క్షేమాన్ని కోరి,అనునిత్యం కోమటి చేను బస్టాండ్ నుంచి రాకపోకలు సాగిస్తున్నటువంటి చిన్నపిల్లల, విద్యార్థుల,వృద్ధుల, ప్రయాణికుల మరియు ప్రజల దాహం తీర్చే సదుద్దేశంతో ఈ చలివేంద్రం ప్రారంభించామన్నారు. ఇలా..ప్రజలకు సురక్షితమైన నీరు, పెరుగు, మజ్జిగ అందించడం మా బాధ్యతగా భావిస్తామన్నారు. ఈ సందర్భంగా కాసిపేట ఎస్సై ఆంజనేయులు మాట్లా



డుతూ..ఈ చలివేంద్రం అనునిత్యం ఈ బస్టాండ్ నుంచి వెళ్లే ప్రయాణికుల దాహం తీరుస్తుందని, ఈ విధంగా చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన రావడం గొప్ప విషయమని "వర్షా కృష్ణ"ను అభినందించారు.ఈకార్యక్రమంలో భాగంగా సర్పంచ్ జాడి.మాణిక్యశంకర్,కొడప అనంతరావు,కుమ్మరి శేఖర్, రామటెంకి.లక్ష్మీ,సాగర్ సాయికుమార్ ,మహేందర్,సత్యనారాయణ, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎం. అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

వాస్తవం : జైపూర్

పి.ఎం.అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు.శనివారం ప్రధానమంత్రి అజయ్ పథకంలో ఎంపికైన జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ లోని రొమ్మిపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్‌లు,వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పోషకాహారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలను తెలుసుకున్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాలని, ప్రభుత్వ పథకాల అవకాశాలను పూర్తిగా విని



యోగించుకోవాలని తెలిపారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అభిప్రాయాలను తెలుసుకుని,అందరూ పథకాల ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.గ్రామంలోని మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణపై కిష్టాపూర్ పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వెలిపించారు.అంతకుముందు కుందారం గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ పథకం కింద వేతన కార్మికులు చేపడుతున్న పనులను పరిశీలించారు. కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి పి పి ప్రభావిత గ్రామాల ఆరోగ్యంపై

# ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం :ఈడి చిరంజీవి

వాస్తవం : జైపూర్

జైపూర్, ఏప్రిల్ 18: సింగరేణి యాజమాన్యం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ శిబిరాల ద్వారా గ్రామస్థుల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన నివారణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిబిరంలో డాక్టర్ కె. పవన్ ఆధ్వర్యం



లో సుమారు 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

# అంగన్వాడీలో అన్నప్రాసన శ్రీమంతాలు



వాస్తవం : చందుర్తి

పోషణ పక్వాడలో భాగంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-2లో గర్భిణీలకు శ్రీమంతాలు (సీమంతాలు), చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..6 నెలలు నిండిన చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించామని. తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు గర్భిణీ స్త్రీలకు పోషకాహార , వారి ఆరోగ్యం కోసం ప్రత్యేక అవగాహన కల్పిస్తూ సీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందాల శారద,అనపర్తి నరేష్ సూపర్ వైజర్ శంకరమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ,లక్ష్మణ్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ అంగన్వాడీ ఉపాధ్యాయురాలు జ్యోతి, మంజుల,అనిత,సంధ్య,అంగన్వాడి ఆయాలు, తల్లులు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు

## కల్వచర్లలో ఉపాధి హామీ కూలీలకు

# మజ్జిగ పాకెట్స్ పంపిణీ



వాస్తవం : రామగిరి

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లలో ఉపాధి హామీ పనులు చేస్తున్న 160 మంది కూలీలకు శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో శనివారం చల్లటి మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేశారు.కల్వచర్ల శివారులోని రామగిరి ఖిల్లా ఆనుకుని పనిచేస్తున్న కూలీలకు ఎండవేడిలో దాహార్తి తీర్చి ఉపశమనం కల్పించేందుకు శ్రీ సత్యసాయి బాబా వారి ప్రేరణతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు భజన మండలి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ సభ్యుడు రాజయ్య,సింగరేణి రామగుండం ఓసీ1 అదనపు మేనేజర్ బొంకూరి మోహన్-రేఖ దంపతులు, దండు కనకయ్య,వేగోలపు లక్ష్మీనారాయణ,మెట్టు ప్రభాకర్,రేండ్ల అనిత,కందికట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.చల్లని మజ్జిగ అందుకున్న కూలీలు సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.




# వరిధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ వరిధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల ఆన్ లైన్ ప్రక్రియ, మిలుల్ల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో డీఆర్ డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, పాల్గొన్నారు.

**గ్రామ పంచాయితి సిబ్బందికి**

# నిత్యవసర వస్తువుల పంపిణి

**గుంజపడుగు సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్**



వాస్తవం : మంథని

మంథని మండలం గుంజపడుగు గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యు వర్కర్స్‌కు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను గ్రామ సర్పంచి దండేవేనా సంధ్య బానేష్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ప్రతిరోజు వారు చేస్తున్న సేవలకు ఎవరు మర్చిపోకూడదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మీ సదానందం,వార్డు సభ్యులు దొడ్డిపట్ల శంకర్,కాసిపేట తిరుపతి,భోగి రాజేశ్వరి,దేవల లక్ష్మి,ఉదరి కవిత,సాదుల సుజాత,దేవరకొండ కోసం, సాదుల కళ్యాణి,భోగే సంపత్,సుమలత పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు కొత్త ఫోన్ల పంపిణీ

**మరియు శ్రీమంత కార్యక్రమాలు.**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు,ఐటీడీఏ పీవో బి రాహుల్**

చర్ల : వాస్తవం





అంగన్వాడి టీచర్ల విధి నిర్వహణను సులభతరం చేసేందుకు తెలంగాణ సర్కారు కొత్త స్మార్ట్ ఫోనులను అందజేసిందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు అన్నారు. చర్ల ఐసిడి ఎస్ ప్రాజెక్టు పరిధిలో డి పి ఓ చైతన్య ఆధ్వర్యంలో తేగడ రైతు వేదికలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం శనివారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఐటిడిఏ పిఓపి రాహుల్ పాల్గొని మాట్లాడుతూ పాత ఫోన్లో సాఫ్ట్వేర్ అప్డేట్ కాకపోవడం, హ్యాంగ్ అవుతుండటంతో ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు, కొత్త స్మార్ట్ ఫోన్లు ఇస్తుందన్నారు. జిల్లాలో ఈనెల 23 వరకు పోషణ్ పక్వాడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలు తల్లి బిడ్డల పోషక ఆహారంను ఏ విధంగా తీసుకోవాలో దానిపై ఐటిడిఎపిఓ రాహుల్ అవగాహన కల్పించారు. పిల్లల అక్షరాభ్యాసం,అన్నప్రాసన,గర్భిణీ స్త్రీల శ్రీమంతం,వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంల మండల తాసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో ఈదయ్య,టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్,ఆత్మ కమిటీ చైర్మన్ ఇందులో బుచ్చిబాబు,అధికారులు,ప్రతినిధులు, అంగన్వాడీ సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, ప్రజలు,పాల్గొన్నారు

**బలహీనవర్గాల మహిళలకు**

# రిజర్వేషన్లు కల్పించాలి

**న్యాయవాది,రాజకీయ విశ్లేషకులు జే.కిరణ్ కుమార్**



వాస్తవం : హుస్నాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహిళా బిల్లు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్టసభల్లో కల్పించాలని,బిల్లు తీసుకురావడం అభినందనీయమని కానీ మహిళా బిల్లులో బలహీన వర్గాలు ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళలకు సంబంధించి 33 శాతంలో వారి వాటా లేకపోవడం దారుణమని రాజకీయ విశ్లేషకులు,న్యాయవాది జే.కిరణ్ కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఈ బిల్లుపై స్పందిస్తూ... బలహీన వర్గాల ప్రస్తవన మహిళా బిల్లులో లేకపోవడం వల్ల వారు చట్టసభల ప్రాతినిధ్యానికి దూరమయ్యే అవకాశం ఉందన్నారు. మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఇండియా కూటమి సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లలో బలహీనవర్గాలకు సంబంధించిన వారి రిజర్వేషన్ గురించి బిల్లులో పొందుపరచాలనిఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బలహీనవర్గాల రిజర్వేషన్ అంశం తేలిన తర్వాతే మహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో న్యాయవాదులు మణిగొండ యేసుదాసు, బత్తుల అరుణ్ తేజ్, పి.ప్రవీణ్‌లు ఉన్నారు.

**హెల్మెట్ ధరించని వాహనదారులకు**

# గులాబీ పూలతో 'సత్కారం'

**రోడ్డు భద్రతపై ఎల్కతుర్తి**

**సీఐ పులి రమేష్ వినూత్న అవగాహన**

వాస్తవం : ఎల్కతుర్తి



ఎల్కతుర్తి పోలీస్ సర్కిల్ పరిధిలో శనివారం ఉదయం రోడ్డు భద్రతపై వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల పరిపాలన కార్యక్రమంలో భాగంగా,సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి బస్టాండ్ సర్కిల్ వద్ద "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి, వారికి జరిమానాలు విధించకుండా,గాంధీగిరి పద్ధతిలో చేతిలో గులాబీ పువ్వు పెట్టి, షాల్వాతో సత్కరించి షాక్‌కు గురిచేశారు. తద్వారా వారిలో పశ్చాత్తాపం కలిగేలా చేసి రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తమ ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.?కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించడం ప్రాథమిక బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించి,ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి పోలీస్ సిబ్బంది ఏఎస్ఐలు ఉబేదుల్లా,వెంకట్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్లు బక్కయ్య,భాస్కర్ రెడ్డి,కానిస్టేబుళ్లు నిఖిల్, స్వరూప, జ్యోతి, సుప్రియతో పాటు వివిధ పార్టీల నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.




# పి.ఎం. అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల : వాస్తవం



పి.ఎం.అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం ప్రధానమంత్రి అజయ్ పథకంలో ఎంపికైన జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రొమ్మిపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తదితర అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల శుభ్రతపై చర్యలు తీసుకుని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలను తెలుసుకున్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాలని, ప్రభుత్వ పథకాల అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన కిష్టాపూర్ పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు కుందారం గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించి కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### రైతు భరోసా విడుదల కార్యక్రమం

# విజయవంతం చేయాలి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




వాస్తవం : మంథని

మంథనిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రైతు భరోసా విడుదల కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనముల రేవంత్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,మంత్రివర్గ సహచరులు.రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మంథని,రామగిరి,కమాన్పూర్,ముత్తారం.పాలకుర్తి మండలాల అధ్యక్షులు,గౌరవ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి గారు పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.అలాగే కార్యక్రమం సజావుగా జరిగేలా బాధ్యతలు కేటాయించి,ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.

# పోస్ట్ ఆఫీస్ దాడి కేసును చేదించిన పోలీసులు

వాస్తవం : బాన్సువాడ




బాన్సువాడ పట్టణంలో ఇటీవల జరిగిన పోస్ట్ ఆఫీస్ లో దాడి జరిగిన కేసును మూడు రోజుల్లో పోలీసులు చేదించారు.దీనికి సంబంధించిన వివరాలను శనివారం బాన్సువాడ డి.ఎస్.పి కార్యాలయంలో డిఎస్పి విట్టల్ రెడ్డి పూర్తి వివరాలు వెల్లడించారు. ఎల్లారెడ్డి కి చెందిన భార్యాభర్తలు ఈ సంఘటనకు సంబంధించి పాల్పడ్డారని వివరించారు.బాన్సువాడ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో ఈనెల 13న రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు వెనుక నుంచి ఆఫీసులో ప్రవేశించి నైట్ వాచ్మెన్ ను కట్టెలతో తీవ్రంగా కొట్టారు. అతని జేబులో ఉన్న 1000 రూపాయలతో పాటు పోస్ట్ ఆఫీస్ డ్రాలో పగలగొట్టి పోస్ట్ ఆఫీస్ సంబంధించిన రెండు సెల్ ఫోన్లు దొంగిలించారు. 14వ తేదీన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి బాన్సువాడ పోలీసులు, సిసిఎస్ కామారెడ్డి సిబ్బంది కేవలం మూడు రోజుల్లోనే కేసును చేదించారు.కురుమ శివ కుమార్, కుర్మా లావణ్య ఎల్లారెడ్డికి చెందినవారు పోస్ట్ ఆఫీస్ లో చేరబడి వాచ్మెన్ సాయిలును కొట్టడంతో పాటు అతని వద్ద ?1000 ఒక సెల్ఫోను పోస్ట్ ఆఫీస్ కి సంబంధించిన రెండు సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లారు వీరిపై హైదరాబాదులో సైతం దొంగతనం కేసులు ఉన్నాయి అని డిఎస్పి తెలిపారు. కేసును చాకచక్యంగా ప్రదర్శించి టౌన్ సిఐ శ్రీధర్ , ఎస్సై తో పాటు కానిస్టేబుళ్లు అశోక్ ను ఈ కేసును చేదించడంతో జిల్లా ఎస్పీ వారిని అభినందించారు,రివార్డును సైతం ప్రకటించారు. విలేకరుల సమావేశంలో డిఎస్పీతో పాటు టౌన్ సిఐ శ్రీధర్,ఎస్సై, కానిస్టేబుళ్ళు,సిబ్బంది తదితరులు ఉన్నారు.






# వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల : వాస్తవం

వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వేంపల్లి వద్ద జిల్లా రవాణా శాఖ కార్యాలయ ఆవరణలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి జిల్లా రవాణా అధికారి సిహెచ్. రంజిత్ తదితర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో,లారీ డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు దాదాపు 200 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందించారని చెప్పారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో వేగ పరిమితి పాటించాలని,మద్యం సేవించి లేదా మొబైల్ ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడపకూడదని హెచ్చరించారు.వాహనం నడిపే వారికి కంటిచూపు అత్యవసరమని, అవసరం ఉన్నవారికి శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.రోడ్డు ప్రమాదం ఒక కుటుంబానికి పెద్ద నష్టాన్ని కలిగిస్తుందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్ల గుర్తింపు,




సిగ్నల్ వ్యవస్థల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికితే లైసెన్స్ సస్పెండ్ చేస్తామని, 18 సంవత్సరాల లోపు వారు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యను మించిన దైవం లేదు

### భవిష్యత్తులో గొప్పగా చదువుకొని రాణించాలి
### ఇంటర్మీడియట్ స్టేట్ టాపర్‌ను సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

వాస్తవం : మంథని

విద్యను మించిన దైవం లేదని,భవిష్యత్తులో గొప్పగా చదువుకొని రాణించాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో స్టేట్ ర్యాంక్ సాధించిన మంథని పట్టణం తెలంగాణ మైనార్టీ సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థిని మనోజ్ఞ బైపీసీ ప్రథమ సంవత్సరంలో 440కి 436 మార్కులు సాధించింది.మైనార్టీ కళాశాల విద్యార్థిని మనోజ్ఞను తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.శాలువాతోసన్మానించి,ఆశీర్వదించారు.మనోజ్ఞ ఉన్నత మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు.గతంలో విద్య కొందరికే అనేది ఉండేది,ఇప్పుడు మాత్రం అందరికీ అందుబాటులో ఉందని ,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని రాణించాలన్నారు.గురుకులాలు రాష్ట్రంలో ఉన్నతంగా కొనసాగుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.అత్యుత్తమ మార్కులు కనబరిచిన మనోజ్ఞను మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల,బోధన,బోధనేతర సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,ఖానాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్,వార్డు సభ్యులు జంజర్ల శ్రావణ్,నాయకులు జంజర్ల నరేష్,సందేవన మధుకర్, ఐదీర్,సందేవేన పోషన్న, పాల్గొన్నారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లు అడ్డుకోవడం పట్ల నిరసన

### దిష్టిబొమ్మ దహనం విఫలం

వాస్తవం : చందుర్తి

మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్,దాని మిత్ర పక్షాలు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ చందుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొకిలె విజేందర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శనివారం ఇండియా కూటమి దిష్టిబొమ్మను దహనం యత్నించగా పోలీసులు అడ్డుకోవడం తో రోడ్డుపై బైఠాయించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని వ్యతిరేకించడం అంటే మహిళల సాధికారతను అడ్డుకోవడమేనని విమర్శించారు. దశాబ్దాలుగా మహిళలు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కోసం పోరాడుతుంటే, విపక్షాలు మాత్రం తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరమని, మాటల్లో మహిళా సాధికారత అని చెప్పుకుంటూ, చేతల్లో మాత్రం వ్యతిరేకించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా విపక్షాలు తమ సంకుచిత రాజకీయాలను



పక్కనబెట్టి, మహిళల హక్కులను గౌరవిస్తూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. లేకపోతే మహిళల తీర్పు ప్రజాస్వామ్యంలో వారికి తగిన సమాధానం చెబుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అల్లాడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి,పెరుక గంగరాజు,చిలుముల హమ్మయ్యచారి,చింతకుంట గంగాధర్,మండల ఉపాధ్యక్షులు,గడిగొప్పుల జీవన్,యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్,కిషన్ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట సాగర్,దేవయ్య,మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి,తోట శంకర్,ఏగోలం గణేష్,గంగాధర సురేష్,జలగం శ్రీనివాస్,మల్లేశం,గోపాల్, తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాలుగు లేబర్ కోడ్‌ల ఉపసంహరణకు

# కాశిపేట గనిలో కార్మికుల నల్ల బ్యాడ్జీల నిరసనన

మందమర్రి : వాస్తవం

మందమర్రి ఏరియా కాశిపేట గని వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఏఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల అంజయ్య మాట్లాడుతూ, ఐక్య సంఘటన ద్వారానే కార్మికుల సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు విఫలమయ్యాయని విమర్శించారు. సింగరేణిలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి పరిరక్షణ కోసం బలమైన ఐక్య కార్మిక ఉద్యమం అవసరమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై తీసుకొస్తున్న విధానాలను ఎదుర్కోవాలంటే కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాల్సిన సమయం ఇదేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న బొగ్గు గనుల వేలం పాటలను రాష్ట్రంలో రద్దు చేయాలని, సింగరేణి అన్వేషించిన బొగ్గు నిక్షేపాలున్న అన్ని బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.నిరసన కార్యక్రమంలో సింగరేణి అంబాల మ గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



### కృతజ్ఞతలు తెలియజేసిన

# మాజీ కార్పొరేటర్



వాస్తవం : జూబ్లీహిల్స్

చాలా కాలం నుండి డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందితో సతమాతము అవుతున్నారు డ్రైనేజ్ పనులు నిమిత్తం 50 లక్షలు రూపాయల నిధులతోనే పంజాగుట్టలో ఉన్న అగర్వాల్ హాస్పిటల్ నుండి కమ్మ సంఘం ఎదురుగా నుండి ఇమేజ్ హాస్పిటల్ వరకు 450 దయా డ్రైనేజీ పైపులు పనులు ప్రారంభించడనికి ట్రాఫిక్ క్లియరెన్స్ లభించింది.వివరాల్లోకెళ్తే గత పది సంవత్సరాలు నుంచి ఎల్లారెడ్డి గూడ నాగార్జున కాలనీ చుట్టు పక్కన ఉన్న ప్రజలు చాలా ఇబ్బంది ఎదుర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను జూబ్లీహిల్స్ ఎం ఎల్ ఎ వి.నవీన్ యాదవ్ దృష్టికి.సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ తీసుకుపోవడంతో వారు వెంటనే అధికారులను ఆదేశించి 50 లక్షల రూపాయలు మంజూరు చేశారు ఇమేజ్ హాస్పిటల్ దగ్గర వర్షం వచ్చినప్పుడు నీళ్ళు ఎక్కువగా ఆగేవి ఇప్పుడు అలాంటి సమస్య రాకుండా ముందస్తుగా పనులు చేపియ్యడం జరుగుతుంది అని అన్నారు.ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు వనం సంగీత శ్రీనివాస్ యాదవ్.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి మోహన్ కుమార్,హెచ్ఎం డబ్ల్యూ ఎస్ సి,జి ఎం ప్రభు. డీజియం.జిఎం.మేనేజర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో

# గ్రామ పంచాయతీ అధికారి మృతి



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామ పంచాయతీ అధికారి ముస్తఫా శనివారం నాడు విధులు ముగించుకొని కోదాడలోని తన నివాసానికి వెళ్తుండగా మార్గమధ్యలో దురాజ్‌పల్లి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందాడు. ముస్తఫా మృతితో స్వగ్రామం లో విషాదఛాయలు నెలకొన్నాయి. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు,తిరుమలగిరి తహసీల్దార్ హరిప్రసాద్ గ్రామ కార్యదర్శి బీమ్ జా లు ముస్తఫా కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని హామీఇచ్చారు.




# హుస్నాబాద్ పోలీసుల వినూత్న కార్యక్రమం

**తప్పు చేసిన వాహనదారులకు జరిమానా బదులు**

**గులాబీ దండలతో అవగాహన**

**వాస్తవం : హుస్నాబాద్**



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్య క్రమంలో భాగంగా హుస్నాబాద్ ట్రాఫిక్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు శనివారం ఒక వినూత్న కార్య క్రమాన్ని చేపట్టారు. సాధారణంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించడం పరిపాటి, కానీ శనివారం "జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే" పేరుతో ఎటువం టి ఫైన్లు వేయకుండా, కేవలం ప్రేమతో కౌన్సెలింగ్ నిర్వహించి వాహనదారుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం చేశారు. కార్యక్రమ ముఖ్యాంశాలలో భాగంగాహుస్నాబా ద్ పట్టణంతో పాటు రహదారిపై ప్రయాణిస్తున్న వాహ నదారులను తనిఖీ చేసిన పోలీసులు, నిబంధనలు పా టించని వారికి ఎటువంటి చలాన్లు విధించలేదు. బదు లుగా, వారు చేసిన తప్పుకు ఎంత జరిమానా పడుతుం దో వివరించి, ఆ నిబంధన ఉల్లంఘన వల్ల ప్రాణాలకు ఎంత ప్రమాదమో తెలియజేశారు. అనంతరం వారికి ఒక గులాబీ దండ వేసి, మళ్ళీ తప్పు చేయవద్దని సున్ని తంగా హెచ్చరించారు."కేవలం జరిమానాలు విధించ డం మా ఉద్దేశం కాదు, ప్రతి వాహనదారుడు క్షేమంగా ఇంటికి చేరాలనేదే మా ఆకాంక్ష అని ట్రాఫిక్ పోలీసులు పేర్కొనడం కోసమెరుపు. ప్రజల ఆలోచనా విధానంలో మార్పు కోసమే ఈ 'జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే' నిర్వహిం చామని హుస్నాబాద్ ఎస్ ఐ లక్ష్మ రెడ్డి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ వెంకటేశ్వర్ రెడ్డి , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అతులాకుతలం

**మరిమడ్ల-నిమ్మపల్లి రహదారిపై నిలిచిన రాకపోకలు**

**గాలివానకు నేలకొరిగిన భారీ వృక్షాలు**

**స్తంభించిన రాకపోకలు**



**వాస్తవం: కోనరావుపేట**

కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ప్రకృతి మరోసారి ప్రకోపించింది. శనివారం ఆకాలంలో కురి సిన భారీ గాలివాన బీభత్సానికి మరిమడ్ల - నిమ్మపల్లి ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడటంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. ఈదురుగాలుల ధాటికి రహదారికి ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు ఒక్క సారిగా రోడ్డుపై కూలిపోయాయి. దీంతో అటు రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లా ఇటు మండల కేంద్రానికి వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కిలోమీ టర్ల మేర వాహనాలు బారులు తీరడంతో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు, వా హనదారులు చెట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు వేసిన వారి ధాన్యం కుప్పలపై కవర్లు గాలికి లేచిపోశాయి. వర్షంతో కొంతమేరకు ధాన్యం తడి సింది. రైతుల గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి.

## అంబేద్కర్ రాష్ట్రీయ సమ్మాన్ పురస్కారం

# అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**భీమ్ పుత్ర శ్రీనివాస్ జల్లంపల్లి**

**మందమర్రి, : వాస్తవం**



మందమర్రి పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) ఉపాధ్యాయుడు డాక్టర్ భీమ్ పుత్ర శ్రీనివాస్ జల్లంపల్లి ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్స్ ఆఫ్ ఇండియా ఈ-మ్యాగజైన్‌లో చోటు సంపాదించడం తోపాటు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్రీయ సమ్మాన్--2026 పురస్కారాన్ని అందుకున్నారు. ఈ మేరకు నిర్వా హకులు శనివారం పోస్టు ద్వారా అవార్డు, సర్టిఫికెట్, మెడల్, జ్ఞాపికలను అందజేశారు. మండలంలో నివసిస్తు న్న డాక్టర్ భీమ్ పుత్ర శ్రీనివాస్ జల్లంపల్లి విద్యా రంగం లో 25 సంవత్సరాలకు పైగా సేవలందించిన అంకిత భావం గల ఉపాధ్యాయుడిగా కొనియాడారు. విద్యార్థుల తో స్నేహపూర్వకంగా వ్యవహరించే విధానానికి ప్రసిద్ధి చెందిన ఆయన, పాఠశాల యూనిఫాంలో విద్యార్థులతో కలిసి బోధించడం ద్వారా క్రమశిక్షణ, సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ "యూనిఫాం టీచర్"గా ప్రాచుర్యం పొం దారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పని, ఆచరణాత్మక అభ్యా సం,చేస్తూ నేర్చుకోవడం వంటి వినూత్న బోధనా పద్ధ తుల్లో ఆయనకు నైపుణ్యం ఉందని తెలిపారు. అలాగే కోవిడ్-19, ఆరోగ్య విద్య, అవయవ దానం, శరీర దానం వంటి సామాజిక అవగాహన కార్యక్రమాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొంటున్నారని వెల్లడిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ భీమ్ పుత్ర శ్రీనివాస్ మా ట్లాడుతూ, అందరి ఆశీస్సులతో అంబేద్కర్ పేరుతో పుర స్కారం లభించడం ఆనందంగా ఉందని, తనకు సహక రించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్లోబల్ ఐకాన్స్ ఆఫ్ ఇండియా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిష్టాత్మక డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ రాష్ట్రీయ సమ్మాన్--2026 పురస్కారం అందుకు న్న భీమ్ పుత్ర శ్రీనివాస్ జల్లంపల్లిని పలువురు అభినం దించారు.






# తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్**

**కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది..మాజీ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్**

**వాస్తవం : హుస్నాబాద్**

మాయ మాటలు తప్పుడు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని ఎప్పుడో కోల్పోయిందని మాజీ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ లు విమర్శించారు. శనివా రం మండలంలోని పోతారం(ఎస్)శుభం గార్డెన్‌లో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్ మాజీ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరు కాగా ఈ సమావేశానికి మాజీ శాసన సభ్యుడు వొడితల సతీష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమా ర్ మాట్లాడుతూ.... 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రజలకు మొండి చెయ్యి చూపించిందని విమర్శించారు. హుస్నాబాద్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారాన్ని ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని విమర్శించారు. నూతనంగా గెలిచిన బీఆర్ ఎస్ పార్టీ సర్పంచులకు పార్టీ మరియు నేను అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.... కొద్దికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వి శ్వాసాన్ని కోల్పోయిందన్నారు. ప్రజలందరూ తిరిగి కేసీఆర్ స మర్థ నాయకత్వం వైపు ఆశగా చూస్తున్నారని పేర్కొన్నారు. గతం లో పనికిరాదని విమర్శించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఇప్పుడు మరమ్మతులు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం ద్వారా కాంగ్రెస్ నాయకుల మాటలన్నీ అబద్ధమని తేలిపోయింద న్నారు. అలాగే తెలంగాణ--ఆంధ్ర విభజన అంశంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌ రవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని, తెలంగాణపై బీజేపీ అస లు వైఖరి స్పష్టమవుతోందని విమర్శించారు. తెలంగాణ గౌరవా న్ని కాపాడేది, రాష్ట్ర హక్కుల కోసం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే నని స్పష్టం చేశారు. 20వ తేదీన జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్గొంటారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివచ్చాల ని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి ఇన్‌చార్జీలు, యువజన నాయ కులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# దిగజారుతున్న అగ్రశ్రేణి మీడియా

**పూర్తిగా పార్టీల రంగేసుకున్న వైనం**

**ఇలాంటి మీడియాలకు వందల కోట్ల ప్రజాధనం పంచిపెట్టడం సబబేనా?**

**ముసుగులు తొలగిన పాత్రికేయం**

**ఛీ కొడుతున్న జనం**

జర్నలిజానికి ఓ ప్రమాణం అనేది ఉంటుంది. కట్టుబాట్లు ఉంటాయి.ఏది మంచి, ఏది చెడు? అనే విచక్షణతతోపాటు ప్రజాప్రయోజనమే అంతిమ లక్ష్యంగా ఉంటుంది.మీది ఏ పక్షం అంటే మాది ప్రజాపక్షం అని ధైర్యంగా చెప్పగలిగేదే జర్నలిజం.ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాస్వామ్యానికి కావలిగా నిలిచేదే మీడియా.ఇదంతా ఇప్పుడా? గతంలో పరిస్థితా? అనే ప్రశ్న వేస్తే.. గతంలో ఉన్న పరిస్థితే ఇది అని చెప్ప దానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. మరి ఇప్పుడు మీడియా పరిస్థితి ఏంటంటే? ప్రజామీడియా స్థానంలో పార్టీ మీడియా రాజ్యమేలుతోంది. కోట్ల రూపాయలను పార్టీల నుంచి వివిధ మార్గాల ద్వారా దండుకున్న కొన్ని పార్టీల మీడియాలు నేడు అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణీ అవుతూ అసలు సిసలు పాత్రికేయం ఇదేనని విర్రవీగుతున్నాయి.తాము రాసిందే నిజం..తాము చూపిందే సత్యం అనే విపరీత ధోరణితో మొత్తం పాత్రికేయ వృత్తినే ప్రజల నోటితో ఛీకొట్టే స్థితికి దిగజార్చడం విచారించదగిన పరిణామం.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే ఇప్పుడున్న మీడియాలో అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణీ అవుతూ ప్రభుత్వాల నుంచి అన్ని రాయితీలు, ప్రకటనలు పొందున్న మీడియాల్లో నూటికి తొంభైతొమ్మిది శాతం పార్టీ మీడియాలే అని చెప్పుకోవడంలో ఎలాంటి సందేహం లేదు.అయితే పార్టీలకు మీడియాలు ఉండటంలో తప్పులేదు. తమ పార్టీ కార్యకలాపాలతో ప్రజలకు దగ్గరయి తాము అధికారాన్ని ఎలా అందుకోవాలనే లక్ష్యంతో పార్టీలు తమ గొంతుకగా మీడియాలను ఏర్పాటు చేసుకుంటు న్నాయి. ఇలాంటి మీడియాల్లో అన్ని రకాల వార్తలు ఉంటాయని పాఠకుడు వెతుక్కోవడం అత్యాశే అవుతుంది. పత్రికలు అంటే అన్ని రకాలు,అన్ని వర్గాల గొంతుకగా నిలచేవే.అలాంటి మీడియాలకు ప్రజాహి తంగా పనిచేస్తున్నాయనే ఉద్దేశంతో ప్రభుత్వాలు కార్యాలయాల నిర్మాణాల కోసం స్థలాలు, అందులో పనిచేసే పాత్రికేయులకు అక్రిడేషన్లు, ఇతర ప్రభుత్వ పథకాలతోపాటు కోట్లాది రూపాయల పత్రికా ప్రకట నలను ఇస్తుంటాయి. ఇందులో ఎలాంటి తప్పుపట్టాల్సిన పనిలేదు. కానీ ప్రజల కోసం కాకుండా కేవలం పార్టీ ప్రయోజనాల కోసమే పత్రికలు, మీడియాలు నడిపితే ప్రభుత్వ రాయితీలు,ప్రకటనలు ఇవ్వచ్చా? అనే సందే హం ఇప్పుడు చర్చల్లో ఉన్నది.తమ పార్టీల ప్రయోజనం కోసం నిరంతరం తపించే మీడియాలకు అన్ని రాయితీలు ఇస్తూ కోట్లాది ప్రజాధనాన్ని ప్రకటనల పేరుతో దోచిపెడుతూ నిజంగా ప్రజల కోసం పనిచేసే పత్రికలను, మీడియాలను చిన్న చూపుచూస్తూ..అలాంటి మీడియాల్లో పనిచేసే పాత్రికేయులను అసలు మీరు జర్నలిస్టులు కానేకాదంటూ వివక్షత చూపెట్టడంపై నేడు పాత్రికేయ లోకంలో మెజార్టీ వర్గాలు భగ్గుమంటు న్నాయి. ఇదెక్కడి నీతి అంటూ ప్రశ్నిస్తున్నాయి. అయితే ఇదంతా ఒక ఎత్తయితే నేడు అగ్రశ్రేణి మీడియాలుగా చెప్పుకుంటూ తాము చెప్పిందే నిజం..చూపించిందే సత్యం అని విర్రవీగే మీడియాలు తమ స్థాయిని పూర్తిగా దిగజార్చుకున్నాయి. తమ ఇష్టమైన,తమకు దోచిపెట్టే నేత కోసం ప్రతీక్షణం భజన చేస్తూ తమకు గిట్టని నేతలపై బురదజల్లే క్రమంలో ఇటీవల ఈ మీడియాలు మరింత బరితెగించాయి. తాజాగా ఏపీలో వైసీపీ నేతల భార్యలపై ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ కొత్త పలుకు శీర్షికలో రాసిన వ్యాఖ్యలు ఎంత నీచంగా ఉన్నాయో చూశాం.ఇలాంటి వ్యాఖ్యలను చూస్తే వేమూరి రాధాకృష్ణ జర్నలిస్టా? లేక పార్టీ కండువా కప్పుకున్న కార్యకర్తనా?అనే అనుమానం కల్గుతుంది.అసలు అక్కడ అధికారంలో ఉన్న అధికార పక్షాన్ని విమర్శించాల్సిన రాధాకృష్ణ నిత్యం ప్రతిపక్షం మీద విమర్శలు చేయడం చూస్తే ఆయన నిష్పక్షపాతం ఏపాటిదో అర్థం అవుతుంది. ఇదిలా ఉంటే పెద్ద మీడియాల హెడ్డింగులు,థంబ్‌నైల్స్ చూస్తే సోషల్ మీడియాలో కొన్ని బూతు చానెళ్ల స్థాయికి దిగజారాయనే విమర్శలు ఉన్నాయి. ఓ రకం మీడియా చంద్రబాబు మనవడికి భజన ,మరో ఛానెల్ వైఎస్ జగన్ భజన చేస్తూ పూర్తిగా పార్టీ మీడియాలుగా దిగజారడం గమనార్హం. విశ్వసనీయతకు మారుపేరుగా నిలవాల్సిన మీడియాలు దిగజారి పక్షపాతంగా వార్తలను ప్రజలకు అందించడంపై పాఠకులు మండిపడుతున్నారు.చివరికి జరగని విషయాన్ని కూడా జరిగినట్లుగా ప్రజలకు ఎక్స్‌క్లూజివ్ అంటూ తప్పుడు సమాచారాన్ని అందించడం నిజంగా పాత్రికేయ వృత్తిలో అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణీ అవుతున్న మీడియాల దిగజారుడుతనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఇదిలా ఉంటే న్యూస్ స్టూడియోల్లో ఉంటూ చర్చల పేరిట కొందరు సీనియర్ జర్నలిస్టులుగా చెప్పుకుంటూ పూర్తిస్థాయిలో రాజకీయ నేతలుగా మాట్లాడటం సిగ్గుచేటు. రాజకీయ నాయకులు రాజకీయ వ్యాఖ్యలు చేయాలి కానీ ఈ జర్నలిస్టులకు రాజకీయాలతో పనేంటని ప్రజలు ఛీకొడుతున్నారు. ఇంకా కొందరు టీవీ జర్నలిస్టులైతే ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ ప్రజలు తిరగబడాలని, అల్లర్లు, ధ్వంసాలు చేయాలని, ప్రతీకారాలు తీర్చుకోవాలని నేరుగా వ్యాఖ్యానిస్తూ సిగ్గు విడిచి వ్యాఖ్యలు చేయడం చూస్తే వీళ్ళు జర్నలిస్టులా? బరితెగించిన పార్టీ కార్యకర్తలా అని సామాన్య ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితి మనం ఏ ఒక్క మీడియాలో ఉన్నదని చెప్పలేం. దాదాపు తొంభై తొమ్మిది శాతం మీడియాలది ఇదే పరిస్థితి. నిజంగా ఇదంతా పాత్రికేయ ముసుగేసుకుని పార్టీల కోసం పనిచేస్తున్న మీడియాల నీచమైన వ్యవహారం. ఇలాంటి మీడియాలతో మొత్తం పాత్రికేయ వృత్తిపైనే ప్రజల్లో ఏహ్యాభావం ఏర్పడింది.అయితే తమకు నచ్చిన పార్టీల కోసమో లేక తమ సొంత పార్టీల కోసమో మీడియాలు పనిచేయడం ఇదో కొత్తకాదు. ఎప్పటినుంచో ఈ దుర్గతి ఉన్నది.అయితే గతంలో ఇంతలా బరితెగింపు లేదు. కొద్దోగొప్పో ప్రజల కోసం మీడియాలు పనిచేసేవి.తమ రాతలు, చేతల్లో బ్యాలెన్స్,కొన్ని కట్టుబాట్లను పాటించేవి. తమకు ఇష్టమైన పార్టీ కోసమో,తమకు మేలు చేసే నేతకోసమో మరీ బయటపడకుండా వార్తలు రాసేవి. కానీ నేడు ఈ కట్టుబాట్లు, పత్రికా సంప్రదాయాలు పక్కకు పెట్టిన కొన్ని అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతూ తమ దిగజారుడు వ్యవహారాలు నడపడం ఇప్పుడు చర్చించాల్సిన అం శమే. ఇలాంటి మీడియాల పరువు నానాటికి ప్రజల్లో దిగజారిపోతోంది. ఆ విషయం ఆయా మీడియాల కు తెలుసు. కానీ ప్రజలు ఏం అనుకుంటే మాకేంటి? మాకు కావాల్సింది ధనార్జనే ధ్యేయం. తమకు అనుకూల ప్రభుత్వం వస్తే మొత్తం ప్రజాధనాన్ని ప్రకటనల పేరిటనో, ఇంకో లాలూచీ వ్యవహారంతోనో దోచేయవచ్చనే దుర్మార్గపు ఆలోచనతోనే ఈ మీడియాలు ఇలా దిగజారి ప్రవర్తిస్తున్నాయి. అయితే గమ్మత్తయిన విషయం ఏంటంటే మొత్తం పార్టీ పత్రికలుగా ఉండి, ప్రజల కోసం పనిచేయకుండా నీతిని వీడి ఏకపక్షంగా పాత్రికేయాన్ని తాకట్టుపెట్టిన ఇలాంటి మీడియాలే ప్రజల కోసం పనిచేసే చిన్న పత్రికలు, చిన్న మీడి యాలపై నిత్యం విషం కక్కుతున్నాయి. ప్రజల కోసం పనిచేసే నిఖార్సయిన పత్రికలు, మీడియాల విషయంలో అవి మీడియాలే కాదంటూ గగ్గోలు పెడు తుండటం విచిత్రం.అయితే ఇప్పుడు ఇలాంటి మీడి యాలకు కాలం చెల్లే రోజులు దగ్గరపడ్డాయి.తాము రాసిందే నిజం..తాము చూపిందే సత్యం అనే సూత్రం డిజిటల్ మీడియా రూపంలో కనుమరుగవుతోంది. ఉన్నది ఉన్నట్లుగా అత్యంత వేగంగా డిజిటల్ మీడియా ప్రజ లకు సత్యాన్ని చూపెడుతోంది.ఇప్పుడు డిజిటల్ మీడి యా పోటీని తట్టుకోలేని ఈ అగ్రశ్రేణి మీడియాలు ఉక్కిరిబిక్కిరవుతూ ఆగమాగం అవుతున్నాయి. ఈ పరి స్థితుల్లో తప్పులు మీద తప్పులు చేస్తూ పూర్తిగా దిగజారి తమ ఉనికినే కోల్పోయి ప్రజల్లో ఛీత్కారాలకు గురవు తున్నాయి. మరి ఇలాంటి మీడియాలకు ప్రకటన పేరిట వందల కోట్ల రూపాయాల ప్రజాధనాన్ని పంచిపెట్టడం సబబా? ఈ విషయం మీద ప్రజల్లో విరివిగా చర్చ జరగాలి. ప్రభుత్వాలు కూడా ఒక్కసారి పునరాలోచించి నిజమైన జర్నలిజానికి పట్టం కట్టాలి. అప్పుడే ప్రజాస్వా మ్యానికి కావలి అనే అర్థం నిలిచి ఉంటుంది. ఆ దిశగా అన్ని వర్గాలు చర్చించాల్సిన తరుణం ఇదే.




